ఐ ఎన్ సి ఇ కోపరేటివ్ సొసైటి సర్క్యులర్ నెం.02/2026-27

మహాజన సభను జయప్రదం చేసిన ప్రతినిధులకు ధన్యవాదాలు!
రూ. 4.59 కోట్ల వడ్డీ మరియు డివిడెండ్ చెల్లింపుకు సొసైటి ఏర్పాట్లు!!
2025-26 విద్యా ప్రోత్సాహకాలకు దరఖాస్తులు ఆహ్వానం!!!

గౌరవ సభ్యులారా!

తేది 29-09-2026 మంగళవారం జరిగిన ప్రతినిధుల మహాజన సభలో ప్రవేశపెట్టిన అన్ని ఎజెండాలను ఏకగ్రీవంగా ఆమోదించి మహాజనసభను జయప్రదం చేసిన ప్రతినిధులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు.

మహాజన సభలో ప్రతినిధులు ఇచ్చిన సలహాలు సూచనలను సభ్యుల దృష్టికి తెస్తున్నాము. సొసైటి రుణాలపై వడ్డీ రేటును తగ్గించాలని, ప్రింట్ చేసి సభ్యులకు అందజేస్తున్న మహాజనసభ నివేదికలను తగ్గించాలని కోరారు.

సభ్యులకు 9% వడ్డీకి రుణాలు ఇచ్చుటకు అవసరమైన నిధులను సొసైటీ ఫిక్సిడ్ డిపాజిట్లుగా సభ్యుల నుంచి తీసుకుంటుంది. డిపాజిట్ల మీద సభ్యులకు 8% నుండి 8.25% వరకూ వడ్డీ చెల్లిస్తున్నాము. సభ్యుల త్రిఫ్ట్, లోన్ త్రిఫ్ట్ డిపాజిట్ల పై 9% వడ్డీ చెల్లిస్తున్నాము. సభ్యుల రుణాలు మీద వచ్చే వడ్డీలో 0.5 శాతం వడ్డీని రుణ మాఫీ పథకానికి కేటాయింపు చేస్తున్నాము. మన సొసైటి సిబ్బంది జీతభత్యాలు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, సభ్యులకిచ్చే స్వీటు, క్యాలెండర్ మొత్తం కార్యకలాపాలు అన్నింటిని కేవలం 0.37% స్వల్ప మార్జిన్ తో నిర్వహిస్తున్నామని సభ్యులు గమనించాలి. డిపాజిట్ దారులైన సభ్యులకు బ్యాంకులతో పోలిస్తే అధిక వడ్డీని, రుణాలు తీసుకునే సభ్యులకు బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం జరుగుతున్నది. చట్టప్రకారం సంవత్సరానికి రెండు మహాజనసభలు జరపాలి. సభ్యులకు సొసైటి ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలను, సంక్షేమ పథకాల అమలు విషయాల సమగ్ర సమాచారాన్ని సభ్యులకు మహాజనసభకు ముందుగానే అందజేయాలి. గత మహాజనసభల సలహాలు సూచనలు మేరకు నివేదికలును సగం శాతానికి తగ్గించి వేశాము. సొసైటీ పాలకవర్గం రాతపూర్వకంగా ఇచ్చే నివేదికలు నిజాయితీకి, జవాబుదారీతనానికి, పారదర్శకతకు నిదర్శనమని సభ్యులు గమనించాలి. సొసైటి సిబ్బంది మీద పని భారాన్ని తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపడతాము. సహకార వ్యవస్థ, బ్యాంకింగ్ రంగం, సొసైటి విషయాల మీద శిక్షణా కార్యక్రమాలకు పాలకవర్గ సభ్యులు, సిబ్బందిని పంపిస్తున్నాము. సభ్యులు తమకు అవసరమైన రికవరీలు, రుణ లభ్యత, బకాయిలు మరియు ష్యూరిటీలు వంటి తదితర వివరాలు సొసైటి www.incecs.com వెబ్సైట్లో పొందుపరచి ఉంటున్నాయి. కావున సభ్యులందరూ వెబ్ సైట్ ను విరివిగా ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తద్వారా కొంతవరకు సొసైటి సిబ్బంది మీద పని భారం తగ్గుతుందని తెలియజేశాము.

<u>డివిడెండ్ మరియు వడ్డీ చెల్లింపు:</u> మన సొసైటి 2025-26 ఆర్థిక సంవత్సర లాభాలను సభ్యులకు షేర్ క్యాపిటల్ మీద 20 శాతం డివిడెండ్, లోన్ త్రిఫ్ట్, త్రిఫ్ట్ డిపాజిట్ మీద 9 శాతం వడ్డీ కలిపి మొత్తం రూ. 4.59 కోట్లు చెల్లించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత 2025-26 ఆర్థిక సంవత్సరం ఆర్థిక లావాదేవీలు, ప్రస్తుత సంవత్సరం ష్యూరిటీ వివరాలు, ఆర్థిక సంవత్సరం రుణం మొత్తం, ప్రమాద బీమా వివరాలు అకౌంట్ కాపీలో పొందుబరచడమైనది. ఇప్పటికే అన్ని యూనిట్లు, సెంటర్లు, డిపార్టుమెంట్లకు సభ్యుల అకౌంట్ కాపీలతో పాటు వారి డివిడెండ్, వడ్డీ, బ్యాంకు ఖాతా వివరాల లిస్టులను పంపించడం జరిగింది. సెలవులో ఉండి అందుబాటులో లేని సభ్యులు వారి ఖాతా వివరాలను తెలుపుతూ సంతకం చేసిన లెటర్ ను incecs@gmail.com లేదా సంభందిత పాలకవర్గ సభ్యులు లేదా సొసైటీకి పంపించగలరు. **సభ్యులు తమ ఖాతా వివరాలను సరిచూసుకొని, మార్పులు ఉంటే సరి చేసి సంతకాలు పెట్టి సొసైటీకి తేది 08-10-2026 లోగా పంపించాలని విజ్ఞప్తి.**

<u>విద్యా ప్రోత్సాహకాలు:</u> 2025 -26 విద్యా సంవత్సరానికి సొసైటి విద్యా ప్రోత్సాహకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. 2025-26 సంవత్సరంలో ఉత్తీర్ణులైన మన సభ్యుల పిల్లలకు పాలకవర్గం అభినందనలు తెలియజేస్తున్నది. సంబంధిత తరగతుల్లో, అలాగే పై చదువులకు జరిగిన పోటీ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు, ర్యాంకులు సాధించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము. మన పిల్లలు అందరూ విద్యలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ గత 33 సంవత్సరాలుగా మన పిల్లలను విద్యలో ప్రోత్సహించేందుకు సొసైటి విద్యా ప్రోత్సాహకాలను అందిస్తున్నది. అందులో భాగంగా ఈ క్రింది పట్టికలో తెలిపిన విధంగా విద్యా ప్రోత్సాహకాలను ఇవ్వడం జరుగుతుంది.

SL	Class	Scholarships	Amount in Rs.	State & Central Ranks (1 to 10)
01	7th	25	1,000/-	10th Highest Marks - Rs.15,000/-
02	10th	25	1,500/-	CEEP - Rs.20,000/-
03	CEEP	05	1,500/-	EAPCET - Rs.25,000/-
04	INTER	25	2,000/-	NEET - Rs.30,000/-
05	ECET	05	2,500/-	JEE (Mains, Adv) - Rs. 30,000/-
06	EAPCET	15	2,500/-	
07	NEET	10	3,000/-	
08	JEE Mains (Paper I only) JEE (Adavance)	12	3,000/-	
	TOTAL	122		

2025-26 విద్యా సంవత్సరంలో సంబంధిత తరగతులు ఉత్తీర్ణులై ఆపై చదువులు కొనసాగిస్తున్న వారు మాత్రమే అర్హులు. దరఖాస్తుతో పాటు సంబంధిత తరగతికి చెందిన మార్కుల లిస్టులు, ర్యాంకు కార్డు, ప్రస్తుతం చదువుతున్న స్టడీ సర్టిఫికెట్/ అడ్మిషన్ ఫీజు రశీదు యొక్క అటెస్ట్ చేసిన జెరాక్సు కాపీలను జత చేయవలెను. సభ్యులు వారి పిల్లల యొక్క సంభందిత దరఖాస్తులతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసినటువంటి అత్యధిక మార్కులు/ర్యాంక్ సరిఫికెట్లు పొంది ఉంటే జతచేయాలని విజ్ఞప్తి. దరఖాస్తులు సొసైటీ కార్యాలయంలో పొందవచ్చును. అలాగే పాలకవర్గ సభ్యులు, డెలిగేట్స్ నుండి కూడా పొందవచ్చును. దరఖాస్తులు సమర్పించిన సభ్యులు తప్పనిసరిగా అక్నాలెడ్జెమెంట్‌ను పాలకవర్గ సభ్యులు లేదా సొసైటీ నుండి పొందాలని మనవి. వివిధ తరగతులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు, వాటి విద్యా బోర్డులను పరిశీలించి పాలకవర్గం తగిన నిర్ణయం తీసుకుంటుంది. సభ్యులు దీనిని గమనించి సహకరించాలని విజ్ఞప్తి. **పూర్తి చేసిన దరఖాస్తులను 23-10-2026 లోగా సొసైటి కార్యాలయానికి అందజేయాలని కోరుతున్నాము.**

అభినందనలతో.....

పాలకవర్గం తరపున
యడ్ల అంజని రాజేష్, కార్యదర్శి
ఐ ఎన్ సి ఇ కోపరేటివ్ సొసైటి

విశాఖపట్నం
03-10-2026

INCE Cooperative Society Circular No. 02/2026-27

THANKS TO THE DELEGATES WHO MADE THE GENERAL BODY MEETING A SUCCESS!
SOCIETY MAKING ARRANGEMENTS FOR THE PAYMENT OF RS. 4.59 CRORE INTEREST AND DIVIDEND!!
APPLICATIONS INVITED FOR 2025-26 EDUCATIONAL SCHOLARSHIPS!!!

Dear Honourable Members!

We sincerely thank the delegates who unanimously approved all the agenda points placed before the Representatives' General Body Meeting held on Tuesday, 29-09-2026 and made the meeting a success.

We are bringing to the members' attention the suggestions made by the delegates at the meeting. They asked that the interest rate on loans to Society members be reduced, and that the printed General Body Meeting reports handed out to members be reduced.

To give loans to members at 9% interest, the Society takes the required funds from members as fixed deposits(FDs). We pay members 8% to 8.25% interest on deposits and 9% interest on members' Thrift and Loan Thrift deposits. Of the interest collected on members' loans, 0.5% is allocated to the Loan Waiver Scheme. Members should note that all of our Society's activities, including staff salaries and allowances, office maintenance expenses, and the sweets and calendar given to members, are run on a margin of only 0.37%. Depositor members receive higher interest than banks and borrowing members receive loans at lower interest than banks charge. According to the law, two General Body Meetings must be held every year and members must be given comprehensive information on the Society's financial transactions, activities and the implementation of welfare schemes before the meeting. In line with the suggestions of previous General Body Meetings, we have already reduced the reports to half. Members should note that the written reports issued by the Society's Board of Management stand as proof of honesty, accountability and transparency. We will take the necessary steps to reduce the workload on Society staff. We are sending the Board of Directors and staff to training programs on the cooperative system, the banking sector and Society subjects. Details that members need, such as recoveries, loan eligibility, dues and sureties are available on the Society's website, www.incecs.com. We therefore request all members to make extensive use of the website and we have informed them that this will reduce the workload on Society staff to some extent.

Dividend and Interest Payment: Arrangements are being made to disburse profits to members at a 20% dividend on Share Capital (SC), 9% on Loan Thrift Deposits (LTD) and Thrift Deposits (TD) amounting to a total of Rs. 4.59 Crore for the Financial Year 2025-26. The 2025-26 financial year transactions and the surety details, the loan amount for the financial year and the PA policy details of the current year have also been incorporated in the account copy for the members. The Account copies of members, along with lists of their dividend, interest and bank account details have already been sent to all units, centres and departments of members. Members who are on leave and unavailable can send a signed request letter stating their account details to incecs@gmail.com or to the concerned directors or to the Society office to confirm the account details. **Members are requested to verify their account details, make changes if any, sign and send them to the Society on or before 08-10-2026.**

Educational Scholarships: Applications are invited for the 2025-26 Educational Scholarships. The Board of Management extends its hearty congratulations to the children of our members who passed in the 2025-26 academic year. Special appreciation goes to those who secured the highest marks and ranks in the respective classes, as well as in the competitive examinations held for higher studies. Wishing all our children to attain the heights in education, the Society has been providing educational scholarships for the last 33 years to encourage our children in their studies. As part of this, educational scholarships will be given as shown in the table below.

SL	Class	Scholarships	Amount in Rs.	State & Central Ranks (1 to 10)
01	7th	25	1,000/-	
02	10th	25	1,500/-	
03	CEEP	05	1,500/-	10th Highest Marks - Rs.15,000/-
04	INTER	25	2,000/-	CEEP - Rs.20,000/-
05	ECET	05	2,500/-	EAPCET - Rs.25,000/-
06	EAPCET	15	2,500/-	
07	NEET	10	3,000/-	NEET - Rs.30,000/-
08	JEE Mains (Paper I only) JEE (Adavance)	12	3,000/-	JEE (Mains, Adv) - Rs. 30,000/-
	TOTAL	122		

Students who passed the respective classes in the 2025-26 academic year and are continuing their higher studies are eligible. Along with the application, attested xerox copies of the mark lists and rank card of the respective class and the study certificate/admission fee receipt of the recent course must be attached. Members are requested to attach any highest-marks/rank certificates issued by the Central or State Governments, if obtained, along with their children's applications. Applications can be obtained from the Society office, Board of Directors and Delegates. Members who submit applications must obtain an acknowledgement from the directors or the Society office. The Board of Management will take a suitable decision after examining the applications received for the various classes and their respective education boards. Members are requested to take note of this and cooperate. **We request that the completed applications be submitted to the Society office on or before 23-10-2026.**

With Regards..

On behalf of the Board of Management
Y A Rajesh, Secretary
INCE Co-operative Society

Visakhapatnam
03-10-2026